క్లుప్తంగా

పెండ్లికూతురుగా గోదాదేవి

సీతంపేట: ధనుర్మాసోత్సవాలలో భాగంగా అక్కయ్యపాలెం శ్రీలలితాపీఠంలో గోదా రంగనాయకుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా ఆదివారం గోదాదేవిని పెళ్లి కూతురిగా అలంకరించారు. ముందుగా గోదా రంగనాయకులకు విశేష అభిషేకం , నీరాటోత్సవం జరిపించారు. సోమవారం ఉదయం 10 గంటలకు గోదా రంగనాయకుల కల్యాణం జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణ సేన్ తెలిపారు.

కేరళ చెరకుకు డిమాండ్


అక్కయ్యపాలెంలో కేరళ చెరకు అమ్మకాలు

సీతంపేట: కేరళ చెరకు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సాధారణంగా అనకాపల్లి నుంచి చెరకు గడలు తెచ్చి విక్రయిస్తుంటారు. సంక్రాంతి నుంచి పరసలు పూర్తి అయ్యే వరకు నగరంలో కేరళ చెరకు విక్రయాలు జరుగుతుంటాయి. అక్కయ్యపాలెం, సీతంపేట, నరసింహనగర్ రైతుబజార్ ప్రాంతాల్లో కేరళ చెరకు గడల విక్రయానికి పెద్ద ఎత్తున సిద్ధం చేశారు. గడ ఒక్కొక్కటీ రూ. 50 నుంచి 60కి విక్రయిస్తున్నారు.

వివేకానందునికి ఘన నివాళి


వివేకానందుని విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతమ్మధార: యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకనంద అని ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్‌రాజు కొనియాడారు. ఉత్తర నియోజకవర్గ కార్యాలయం ఎదురుగా ఉన్న వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్‌లీడర్ విష్ణుకుమార్‌రాజు నివాళులర్పించారు. వివేకానందుడు దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కె. వెంకటరమణ, శంకరరావు, నాగరాజు, అరుణ్ బాబు, లోహిత్ రావు, కోయిలాడ వెంకటేష్, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్వాడీ క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాఖ స్పోర్ట్స్: విశాఖ రైల్వే గ్రౌండ్స్‌లో మార్వాడీ క్రికెట్ టోర్నీ ఆదివారం ప్రారంభమైంది. పోటీలను గ్రేహౌండ్స్ ఐజీ రాజీవ్‌కుమార్ మీనా ప్రారంభించారు. స్థానిక మార్వాడీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటుండగా నిర్వాహకుడు హర్షపగాడియా మాట్లాడుతూ యువతను ఉత్సాహపరిచేందుకు సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా ప్రపంచ హిందీ దినోత్సవం


హిందీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహూ

తాటిచెట్లపాలెం: ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ పరిధిలో ప్రపంచ హిందీ దినోత్సవం (విశ్వ హిందీ దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిసారిగా 1975లో నాగ్‌పూర్‌లో హిందీ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం 2006 నుండి ప్రతి ఏడాది నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. వాల్తేర్ డివిజన్ రాజభాషా విభాగం ఆధ్వర్యంలో సెమినార్, సాంస్కృతిక కార్యక్రమాలను డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ప్రపంచ సంస్కృతీ సంప్రదాయాలను ఏకం చేయడంలో హిందీ ప్రధాన పాత్ర పోషిస్తుందని, దీనిని తెలియజేస్తూ ఎ గ్లోబల్ వాయిస్ ఆఫ్ యూనిటీ అండ్ కల్చర్ అనే నినాదంతో ఈ సంవత్సరం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్తేర్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్‌కుమార్ సాహూ 2025 హిందీ క్యాలెండర్ విడుదల చేశారు.


పురవీధుల్లో హరిదాసు దుర్గాప్రసాద్
సీతమ్మధారలోని ఒక షాపు వద్ద గంగిరెద్దుల వారు

ముంగిళ్లలో హరిదాసుల సందడి

- డూడూ బసవన్నల కోలాహలం
- పట్నంలో పల్లె వాతావరణం
- అంతటా సంక్రాంతి సోయగం

సీతమ్మధార: ధనుర్మాసం నెలరోజులు ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుంటుంది. ఏడాది కాలంలో కనిపించని హరిదాసులు అప్పుడే ఊళ్లలోకి అడుగుపెడతారు. వేకువ జామునే వారు నిద్ర లేచి స్నానాధికాలు ముగించుకుంటారు. కాషాయ వస్త్రాలు ధరించి, నుదుటిన నామాలు దిద్దుకుని, మెడలో పూసల దండలు, రుద్రాక్ష మాలలు ధరించి, అక్షయపాత్ర నెత్తిన పెట్టుకుని, తుంబురా మీటుతూ, ఒక చేత్తో చిడతలతో తాళం వేస్తూ, హరినామ సంకీర్తనతో ముందుకు సాగిపోతుంటారు. పిల్లలు, ఇల్లాళ్లు భక్తి ప్రపత్తులతో అందజేసే ఫల పుష్పాదులు, బియ్యం వంటి వాటిని ఆగి మోకాలి మీద కూర్చుని అక్షయపాత్రలోకి స్వీకరిస్తారు. వారిని దీవించి ముందుకు సాగిపోతారు.

నలభై ఏళ్లుగా..
నేటికి 40 సంవత్సరాలుగా హరిదాసులుగా నగరంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ రామాయణం, అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తున్నారు. పి.ధర్మవరం గ్రామంలో 125 మంది హరిదాసులు ఉన్నారు. వారంతా మిగతా సమయాల్లో ఏదో పని చేసుకుంటూ బతుకుతారు. కార్తీకం, మార్గశిరం, పుష్యమాసాల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు వలస వెళ్లి హరినామ సంకీర్తన చేస్తూ తిరుగుతుంటారు. శ్రీరామ నవమికి భద్రాచలం వెళ్తారు. కల్యాణం అనంతరం అక్షతలు తీసుకొచ్చి భక్తులకు అందజేస్తుంటారు. వీరు ఉదయం 6.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భక్తుల నుండి దానాలు స్వీకరిస్తారు. ఆ సమయంలో ఉపవాసంతోనే వుంటారు. తమను ఇప్పటి వరకు ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అయినా తమను కళాకారులుగా గుర్తించాలని కోరుతున్నారు. ప్రతి నెల పింఛను రూపంలో ఎంతో కొంత అందజేస్తే బాగుంటుందని కోరుతున్నారు.

ఊరూరా డూడూ బసవన్నలు..
సంక్రాంతి పండగ నెల రోజులు డూడూ బసవన్నలు మన లోగిళ్లకు వచ్చి సందడి చేస్తారు. మనం ఇచ్చే బియ్యం, తృణమో పణమో అందుకుని దేశ సంచారం చేస్తారు. గంగిరెద్దుల వారు సంవత్సరంలో ఆరు నెలల పాటు వివిధ ప్రాంతాల్లో కుటుంబ సమేతంగా తిరుగుతారు. మన పురాతన సంప్రదాయమైన డూడూ బసవన్నలు టీవీలు, సినిమాల ప్రభావంతో కాలగర్భంలో కలిసిపోతున్నారు.

కనుమరుగవుతున్న కళ..

అటువంటి హరిదాసులు ప్రస్తుతం నగరంలో అడపాదడపా మాత్రమే కనిపిస్తున్నారు. తాతల కాలం నుంచి ఈ వృత్తికి అలవాటు పడిన వారు కావటంతో కార్తీకం, మార్గశిరం, పుష్యమాసాల్లో మాత్రమే వీరు కనిపిస్తుంటారు. తరతరాలుగా వస్తున్న వారసత్వంపై మమకారం ఉన్న కొంత మంది హరిదాసులు మాత్రమే ప్రస్తుతం నగరంలో కనిపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమను కళాకారులుగా గుర్తించి పింఛన్లు ఇచ్చి ఆదుకోవాలని వీరు కోరుతున్నారు. సీతమ్మధార, బాలయ్యశాస్త్రి లేఅవుట్, నక్కవానిపాలెం, రేసపువానిపాలెం, గాంధీనగర్, క్రాంతినగర్ వంటి ప్రాంతాల్లో సంక్రాంతి వేళ వీరు సందడి చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయాలతో జీవించాలి


కళాకారిణి హర్షిత టీనాకు బహుమతి అందిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చి

సీతమ్మధార: ప్రతి ఒక్కరూ ఉన్నతమైన ఆశయాలతో జీవించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి పేర్కొన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం సీతమ్మధార ఏపీఎస్ఈబీ పార్క్ సమావేశ మందిరంలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి మనసులో మంచీ చెడు ఉంటాయని, మంచి మనసుతో దేవుని గెలిపించి రాక్షసుడిని ఓడించాలన్నారు. మకర సంక్రాంతి ప్రజలంతా సంప్రదాయబద్ధంగా జరుపుకునే పెద్ద పండగగా అభివర్ణించారు. ఈశ్వరీయ బ్రహ్మకుమారి సేవా కేంద్రం ప్రతినిధి బి.కె. రామేశ్వరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక శక్తి ద్వారా ప్రపంచ శాంతి నెలకొల్పవచ్చన్నారు. సీనియర్ జర్నలిస్టు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అధినేత నాగరాజు పట్నాయక్ నేతృత్వంలో కళాకారులు చేసిన బెంగాల్, మణిపూరీ, బిహు, తెలుగు జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అంతర్జాతీయ కళాకారిణి ఆర్. హర్షిత టీనా, యోగా మాస్టర్ రమేష్, టెలీ ఫిలిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాణిభూషణ్‌ను అతిథులు సత్కరించారు. సినీ నటుడు ప్రసన్న కుమార్, ఏపీఎస్ఈబీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ చైర్మన్, సింహాద్రిరాజు, వైస్ చైర్మన్, కె. రామారావు, మహిళా ప్రతినిధులు సావిత్రి, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

త్రీస్టార్స్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం


త్రీస్టార్స్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

కంచరపాలెం: ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో త్రీస్టార్స్ వాకర్స్ క్లబ్ 2025 సంవత్సరానికి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం వేడుకగా జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పెతకంశెట్టి సుకుమార్, అధ్యక్షుడిగా జయతి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా జె.రమేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కాళ్ల వెంకట ప్రసాద్, సహాయ కార్యదర్శిగా ఇమాన్యుయేల్, కోశాధికారిగా సాండి కిషోర్‌కుమార్, జాలీవాకర్‌గా నరసింహారావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా ఎస్. వెంకట్రావు, జి.శ్రీనివాస్. వి.వి.గణపతి, తిరుపతిరావు, అప్పలసూరి, సీహెచ్ అప్పారావు, కటుమూరి శ్రీనివాస్, పి.కోటేశ్వరరావు, రెడ్డి శ్రీనివాస్, వి.ఎ. స్వామి, పి.ఉమామహేశ్వరరావు, బి.రామకృష్ణ, ఎస్.శంకరరావు, టి.అప్పారావు, పీఎస్ మూర్తి పట్నాయక్, వీఏవీ శ్రీనివాస్, ఆర్.వెంకటేష్, పి.చిన్నవెంకటరాజు, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఎస్. సూర్యారావు, ఎలక్షన్ అధికారిగా అడబాల సత్యానారాయణ, ఆడిటర్‌గా రామకృష్ణ, సలహాదారులుగా వి.రాంబాబు, వి.నూకరాజు, పి.అప్పలనాయుడు, మణిభూషణ్ ఎంపికయ్యారు. 101 గవర్నర్ వాకర్ ద్వారకానాథ్, ప్లాటినం డోనర్ వాకర్ ప్రభావతి నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద


నివాళులు అర్పిస్తున్న భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సీతంపేట: స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకుని ఉజ్వల భవిష్యత్ దిశగా ముందుకు సాగాలని భారత్ వికాస్ పరిషత్ ప్రాంత్ అధ్యక్షుడు వంకాయల సన్యాసిరాజు అన్నారు. అక్కయ్యపాలెంలో గల వాగ్దేవి పాఠశాలలో ఆదివారం ఉదయం స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివేకానందుని బోధనలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీవీపీ ప్రతినిధులు రమేష్‌చంద్ జైన్, ఎం.వి.వి.సత్యనారాయణ, ఎం.వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

గాంధీ సెంటర్‌లో..
ఇంటర్నేషనల్ అసోషియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడం సంస్థ ఆధ్వర్యంలో బుల్లయ్య కళాశాలలోని గాంధీ సెంటర్‌లో జరిగిన వివేకానందుని జయంతిలో సిక్కిం మాజీ డీజీపీ అత్తిలి సుధాకరరావు పాల్గొని మాట్లాడారు. వివేకానందుని జీవితం అనుసరణీయం అన్నారు. గాంధీ సెంటర్ అధ్యక్షుడు ఆచార్య బాలమోహన్‌దాస్, నరవ ప్రకాశరావు, కె.ఎస్.ఎన్.మూర్తి, చాట్ల బాబూరావు, బాబ్జీ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

యువత దేశ సేవకు అంకితం కావాలి..
మురళీనగర్: వివేకానందుడి బోధనలు అనుసరిస్తూ యువత దేశ సేవకు అంకితం కావాలని రిటైర్డ్ ఇండియన్ ఎయిర్‌ఫోర్సు అధికారి డాక్టర్ సోమనాథ్ సాహు పిలుపునిచ్చారు. మురళీనగర్ ప్రశాంతి ఆధ్యాత్మిక పార్కులో విశాఖ వివేకానంద యువ మహామండలి, ఆధ్యాత్మిక పార్కు సంయుక్తంగా స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా 41వ జాతీయ యువజన దినోత్సవాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. సీనియర్ సభ్యుడు వర్మ పాల్గొని వివేకానందుడి రాక్ మెమోరియల్, యువజన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. అనంతరం స్వామి వివేకానందుడి బోధనలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. యువత, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. వాకర్స్ జిల్లా–101 పూర్వ గవర్నర్ యు.శుభ, ప్రశాంతి ఆధ్యాత్మిక పార్కు ఉపాధ్యక్షుడు జీవీ రత్నం, స్థానిక నాయకుడ రొంగలి జగన్నాథం, వీవీవైఎం అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయణ, కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖర్, టీచర్ నిర్మల, ఎస్‌జీఎస్ సైనిక్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు


బహుమతులతో ముగ్గుల పోటీ విజేతలు

సీతంపేట: సంక్రాంతి సందర్భంగా సీతంపేట హరిజన వీధిలో గాంధీ హరిజన సేవా సంఘం యువత అధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. సుమారు 120 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొని అద్భుతంగా ముగ్గులు వేశారు. ఈ పోటీలో వంగలపూడి సుజాత మొదటి బహుమతిగా మైక్రో ఓవెన్, జామి శోభ రెండవ బహుమతిగా మిక్సీ, పిల్లి తులసి మూడవ బహుమతిగా ఫ్యాను గెలుపొందారు. మరో ఇద్దరు మహిళలు బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ బహుమతులుగా ఐదు లీటర్ల కుక్కర్లు గెలుపొందారు. ముఖ్య అతిథులు పోలంక సత్యనారాయణ, భీమవరపు శ్రీనివాసరావు, 25వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు బోగవిల్లి గోవింద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ ఆదినారాయణ, గుమ్మడి గోపి, మంచిపిల్లి లక్ష్మణరావు, జామి శివ, కె.వి.రెడ్డి, వినయ్, అఖిల్, బబ్లు, పిల్లి పవన్, కనక, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

కంచరపాలెం: జ్ఞానాపురంలో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈవో డీవీఎస్ సురేష్‌బాబా నేతృత్వంలో ఆలయ పూజారి వాసుపల్లి విజయమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు పులఖండం శ్రీకాంత్ శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలతో పాటు రూ.10, రూ.50 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈవో సురేష్‌బాబా, ఆలయ సిబ్బంది ప్రసాద్, రామకృష్ణ పర్యవేక్షించారు.

‘రాజుగారి దొంగలు’ చిత్ర యూనిట్ సందడి


చిత్రగీతం విడుదల చేస్తున్న యూనిట్ సభ్యులు

దాబాగార్డెన్స్: హిటాసో ఫిల్మ్ కంపెనీ బ్యానర్‌పై లిఖిత నడిమింటి సమర్పణలో నడిమింటి బంగారునాయుడు నిర్మించిన ‘రాజు గారి దొంగలు’ చిత్ర యూనిట్ ఆదివారం విశాఖలో సందడి చేసింది. లోహిత్ కల్యాణ్, రాజేష్ కొంచాడ, జోషిత్ రాజ్‌కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రధారులుగా తెర కెక్కించిన మంచి ఎంటర్‌టైనర్ సినిమా రాజుగారి దొంగలు సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని చిత్ర దర్శకుడు లోకేష్ రనల్ హిటాసో కోరారు. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా సినిమా టీం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవితంలో డబ్బు ప్రాధాన్యత తెలుపుతూ, నలుగురు స్నేహితుల మధ్య డబ్బు విషయంలో జరిగే పలు సంఘటనలతో చిత్రం ఉంటుందన్నారు. విశాఖ పరిసర ప్రాంతాల్లోనే, విశాఖ వాసులతో నిర్మించామన్నారు. గేయ రచయిత భాస్కరభట్ల రచించిన పైసలేరా..పైసలేరా అనే పాటను సంక్రాంతి సందర్భంగా ఈ రోజు విడుదల చేశామన్నారు. ఈ పాటకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించి, విజయవంత చేయాలని కోరారు.

రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఫోర్త్ టౌన్ సీఐ సత్యనారాయణ


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న ద్వారకా ఇన్‌చార్జి సీఐ డి.వి.రమణ

సీతమ్మధార: ఫోర్తుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అల్లర్లు సృష్టించినా, రౌడీయిజం చేసినా కఠిన చర్యలు తప్పవని సీఐ ఆత్మకూరు సత్యనారాయణ హెచ్చరించారు. రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించి వేలి ముద్రలు, సంతకాలు సేకరించారు. మద్యం సేవించి అల్లరు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


ద్వారకా స్టేషన్‌లో..
అల్లర్లు చేయకుండా ఉండాలని ద్వారకా స్టేషన్ ఇన్‌చార్జి సీఐ డి.వి.రమణ రౌడీషీటర్లను హెచ్చరించారు.స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లుకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మీరు చేసే పనులపై ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు.


యువతకు స్ఫూర్తి.. సాంప్రదాయ దీప్తి

- పట్నవాసులకు పల్లె పరిచయం
- సాంప్రదాయ రీతిలో మురళీనగర్ వాసుల సంక్రాంతి సంబరాలు


పండగలో పాల్గొన్న చిన్నాపెద్దా (ఫైల్)


మురళీనగర్‌లో గంగిరెద్దుల సందడి


ఒళ్లు గగుర్పొడిచే పులి వేషధారుల విన్యాసం


తప్పెటగుళ్లు

మురళీనగర్: పండగలు అందరూ చేసుకుంటారు. అయితే ఎవరికి వారు ఇంటి దగ్గర చేసుకుంటే అది పండగెందుకవుతుంది. మనింట్లో చేసుకునేదైతే అది మనకే పరిమితమవుతుంది. అందుకే మురళీనగర్ వాసులు ఇతరులకు భిన్నంగా ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాలు జరుపుకుంటారు.

తెలుగు సాంప్రదాయానికి పెద్ద పీట.. : తెలుగు సాంప్రదాయాలపై మక్కువతో ఇక్కడి ప్రజలు భోగి, సంక్రాంతి సంబరాలు ఊరంతా కలిసి చేసుకుంటారు. ఇందు కోసం మురళీనగర్ వైశాఖి స్పోర్ట్సు పార్కు (స్కేటింగ్ పార్కు)లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మురళీనగర్, మాధవదార ప్రాంతాల నుంచి, మురళీనగర్‌లోని 13 సెక్టార్లలో నివసిస్తున్న కుటుంబాలన్నీ ఈ ఉత్సవంలో పాల్గొంటాయి.

సకుటుంబ సమేతంగా.. : ప్రతి ఏడాది వీరు బంధువులు, రక్త సంబంధీకులతో ఆనందంగా గడిపేందుకు తప్పనిసరిగా మురళీనగర్ చేరుకుంటారు. వీరు తమ పిల్లలకు తెలుగు సాంప్రదాయాలను ప్రత్యక్షంగా చూపించి వారు పాటించే విధంగా చేస్తారు. ఇలా వందలాది కుటుంబాలు వైశాఖి స్పోర్ట్స్ పార్కులో నిర్వహించే భోగి పండగ కోసం సిద్ధమయ్యారు.

సాంప్రదాయ కళల ప్రదర్శన.. : సంక్రాంతి అనగానే విచిత్రమైన వేషధారణతో డూడూ బసవన్నలు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, హరిదాసుల సంకీర్తనలను భోగి, సంక్రాంతి మనకు గుర్తుకు తెస్తాయి. ఇవన్నీ సోమవారం మన కళ్ల ముందు ప్రత్యక్షమవుతాయి. మహిళల కోలాటాల ప్రదర్శన, సాంప్రదాయ నృత్యాలతో పాటు, సంక్రాంతి పర్వదినానికి సంబంధించి సినీ గీతాలకు యువత నృత్య ప్రదర్శనలు ఉంటాయి.

చిన్నారులకు భోగిపండ్లతో దీవెనలు.. : సంక్రాంతికి ముందు రోజు భోగి పండగ నాడు స్నానాలు చేసి పార్కులోని వేదిక వద్దకు చేరుకోగానే భారీ ఎత్తున భోగి మంటలు వేస్తారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు వేసి పెద్దలు దీవిస్తారు. ఉత్సవాల అనంతరం అందరూ కలిసి ఉపాహారం ఆరగిస్తారు. వేదిక పరిసరాల్లో పతంగులతో అలంకరించారు.

అమ్మానాన్నలతో గడుపుతాం..



మేము ఉద్యోగ రీత్యా ఇంగ్లాండ్‌లో ఉన్నప్పటికీ సంక్రాంతికి తప్పనిసరిగా వస్తాం. మురళీనగర్‌లోని మా అమ్మానాన్న, బంధువులందరితో కలిసి పండగ చేస్తాం. ఉత్సవాల్లో పాల్గొంటే ఒక గ్రామంలో ఉన్నట్లు ఉంటుంది. ఆ రోజు మాకు మా అమ్మా నాన్న కొత్త బట్టలు పెడతారు. ఇక్కడికి రెక్కలు కట్టుకుని రావాలని అనిపిస్తుంది.

– వై.ఇందిర, వెంకట వంశీ దంపతులు, ఇంగ్లాండ్

మనవళ్లకు సాంప్రదాయం నేర్పడానికే..



మన సంస్కృతీ సాంప్రదాయాలు చాలా గొప్పవి. మా తర్వాత మా మనవళ్ల తరం కూడా ఈ తెలుగు సాంప్రదాయాలను కొనసాగించేందుకు మురళీనగర్ తప్పనిసరిగా ప్రతి ఏడాది వస్తాం. మేము, మా బిడ్డలు వ్యాపారం, ఉద్యోగ రీత్యా చండీఘడ్‌లో ఉంటున్నా, సంక్రాంతికి తప్పనిసరిగా వస్తాం. స్వచ్ఛమైన తెలుగు వాతావారణం ఇక్కడ లభిస్తుంది.

– రతీరామ్‌ఠాకూర్, ఆశాదేవి దంపతులు, చండీఘడ్

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

మురళీనగర్: వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం కొలువు దీరింది. 2025వ సంవత్సరానికి ఇటీవల ఎన్నికైన సభ్యులతో వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు కార్యదర్శి ఆర్.సత్యనాథం ప్రమాణం చేయించారు. అధ్యక్షుడిగా సనపల భాను ప్రకాష్, ఉపాధ్యక్షులుగా జి.విజయలక్ష్మి, కార్యదర్శిగా సీహెచ్ఎస్ఎస్‌వీ ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.ప్రకాశరావు, కోశాధికారిగా ఆర్.నాగేశ్వరరావు, జాలీ వాకర్ ఎస్.మాధవి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కె.వెంకట వర్మ, పైడి గిరిధర్‌బాబు, కేఎస్ రామకృష్ణ ప్రసాద్, బి.శేఖర్, డి.సతీష్, జి.రామకృష్ణ, ఎ.వీరబాబు, ఎం.నారాయణరావు, ఎస్.శ్రీనివాసరావు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో 101 గవర్నర్ టి.రంగారావు, ఎలెక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, పూర్వ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, 101 పూర్వ గవర్నర్ ఉప్పలపాటి శుభ, వైశాఖి స్పోర్ట్స్ పార్కు అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్ పాల్గొన్నారు.